వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, జనవరి 21, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## హరీశ్‌రావు ట్రిక్స్ ప్లే చేస్తున్నారు: చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



ఫోన్ ట్యాపింగ్ కేసులో వాస్తవాలు ప్రజలకు తెలియకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ట్రిక్ ప్లే చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. నిన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు పిలుస్తున్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే హరీశ్ రావు తెలంగాణ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సిట్ విచారణను పక్కదారి పట్టించేందుకే ఆయన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.



## దావోస్‌లో తెలంగాణ రైజింగ్ దౌత్యం

### దేశంలోనే తొలి నెట్ జీరో గ్రీన్ ఫీల్డ్ నగరంగా ఫ్యూచర్ సిటీ

- ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు
- ఇప్పటికే మరుబెని, సెమ్ కార్ప్‌ల భాగస్వామ్యం
- యూఏఈ మంత్రికి వివరించిన సీఎం.. కలిసి పనిచేస్తామన్న అల్‌మార్రీ
- పలు సంస్థల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి భేటీ
- యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీపై సౌదీ సంస్థ 'ఎక్స్‌పర్టైజ్' ఆసక్తి
- ఏఐ రంగంలో తెలంగాణతో రాయల్ ఫిలిప్స్ భాగస్వామ్యం
- వివిధ రంగాల్లో కలిసి పనిచేసేందుకు గూగుల్ సంసిద్ధత

హైదరాబాద్: దేశంలోనే తొలి కాలుష్య రహిత, పర్యావరణ హిత (నెట్ జీరో గ్రీన్‌ఫీల్డ్) స్మార్ట్ సిటీగా తెలంగాణలో రూపుదిద్దుకోనున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' అభివృద్ధి ప్రాజెక్టు ప్రత్యేకతలను దావోస్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. 30 వేల ఎకరాల్లో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే మరుబెని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వామ్యం కావడం గురించి తెలియజేయడంతో పాటు, రిలయన్స్ గ్రూప్ (వంతారా) ఏర్పాటు చేస్తున్న జంతు ప్రదర్శనశాల ప్రత్యేకతలను వివరించారు.

- మిగతా 2వ పేజీలో

# ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేయండి

### జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరాతో సీఎం చంద్రబాబు భేటీ



- ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎన్నార్టీలు ఎదగాలని పిలుపు
- ఎన్నార్టీల కోసం రూ. 50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన
- విదేశీ విద్య అభ్యసించేవారికి ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు ఇస్తామని హామీ
- ఏపీకి భారీగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని వెల్లడి

ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిన తెలుగు ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, అప్పుడే తెలుగు జాతి సంపూర్ణంగా అభివృద్ధి చెందినట్లు తాను భావిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. దావోస్ పర్యటనలో భాగంగా తొలిరోజు జ్యూరిచ్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 20 దేశాల నుంచి కుటుంబాలతో సహా హాజరైన ప్రవాసాంధ్రులతో ఆత్మీయంగా ముచ్చటించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారికి పిలుపునిచ్చారు.

- మిగతా 2వ పేజీలో



2లో


### గ్యారంటీల ముసుగులో ప్రజాధనం దోపిడీ

- రేవంత్ రెడ్డి పాలనపై హరీశ్‌రావు ఫైర్
- కక్షసాధింపే ఏకైక అజెండా
- బావమరిది కుంభకోణం బయటపెట్టినందుకే సిట్‌ను ఆయుధంగా మార్చారు
- బొగ్గు స్కామ్‌పై పారిపోయే ధోరణి
- భట్టికోమటిరెడ్డి లూటీ నుంచి దృష్టి మళ్లించేందుకే నాటకం



### పార్టీ వ్యవహారాల్లో... నబీన్ నా బాస్

- నా పనితీరుపై నిర్ణేత: మోదీ
- బీజేపీ పగ్గాలు చేపట్టిన నబీన్
- వేడుకగా జరిగిన కార్యక్రమం
- హాజరైన బీజేపీ ముఖ్య నేతలు



## బలవంతపు ట్రాఫిక్ చలానాలకు హైకోర్టు బ్రేక్

- పెండింగ్ చలాన్ల వసూలులో ఒత్తిడి చేయరాదని ఆదేశం
- తాళాలు లాక్కోవడం, వాహనం ఆపడం చట్టవిరుద్ధం
- వాహనదారు చెల్లిస్తేనే చలానా వసూలు
- చెల్లించనివారికి చట్టప్రకారం నోటీసులు

తెలంగాణలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్‌ల వసూలు వ్యవహారంపై హైకోర్టు కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. వాహనదారుల నుంచి బలవంతంగా చలాన్‌లు వసూలు చేయరాదని, చట్ట పరిధిని దాటి ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు పెండింగ్ చలాన్‌ల పేరుతో వాహనదారులను వేధిస్తున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, పౌరుల హక్కులను కాపాడే దిశగా ఈ స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. పెండింగ్ చలాన్‌ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఆపడం, తాళాలు లాక్కోవడం, వాహనాలను సీజ్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై న్యాయవాది

### ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి: పవన్ కళ్యాణ్



2లో

- ఉగాది నుంచి 50% గ్రీన్ కవర్ ప్రాజెక్టు అమలుకు పవన్ ఆదేశం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యం
- ప్రాజెక్టులో అన్ని ప్రభుత్వ శాఖలు భాగస్వాములు కావాలని స్పష్టం
- కాలుష్యాన్ని నియంత్రించే, స్వజాతి మొక్కలకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశం

## చాగోస్‌లా కావొద్దనే...

- గ్రీన్‌లాండ్ స్వాధీన యత్నాలపై ట్రంప్
- బ్రిటన్ తీరుపై అధ్యక్షుని విమర్శలు





## నైనీ కోల్ టెండర్లపై సీబీఐ విచారణ డిమాండ్

- నైనీ కోల్ టెండర్ల రద్దుతో బయటపడిన అవినీతి ఆరోపణలు
- అంతర్గత విభేదాలు బట్టబయలు
- సీఎంమంత్రుల మధ్య చీలికలపై రామచందర్ రావు విమర్శలు
- బంధువులు, సన్నిహితులకు లాభం చేకూర్చే కుట్ర ఆరోపణ
- రాష్ట్ర విచారణ సరిపోదు
- స్వతంత్రంగా సీబీఐతో లోతైన దర్యాప్తు అవసరం

## టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా

- జ్యూరిచ్ లో తెలుగు డయాస్పోరా సమావేశం
- సీఎం చంద్రబాబుతో పాటు పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని విమర్శలు

అర్థమైందా రాజా అంటూ పరోక్ష వ్యాఖ్యలు



2లో

వాయిస్ టుడే

బుధవారం, జనవరి 21, 2026

## ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి: పవన్ కల్యాణ్

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యంగా చేపట్టిన 'గ్రీన్ కవర్' ప్రాజెక్టును ఉగాది నుంచి అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) పండుగలోపు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలూ త్రికరణ శుద్ధిగా పాలుపంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ాామంగళవారం సచివాలయంలో '50% గ్రీన్ కవర్' ప్రాజెక్టుపై అటవీ, పర్యావరణ శాఖలతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనం నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం పచ్చదనం ఉండగా, వచ్చే నాలుగేళ్లలో దీనిని 37 శాతానికి పెంచాల్సి ఉందని, ఇందుకోసం 9 లక్షల హెక్టార్లలో మొక్కలు నాటాలని వివరించారు. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పవన్ సూచించారు. పరిశ్రమల శాఖ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటాలని, తీర ప్రాంతాల్లో ఉప్పునీటిని, పెనుగాలులను తట్టుకునే స్థానిక జాతుల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టును కూడా సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే పండ్ల మొక్కలు, కాలువ గట్ల వెంబడి మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, బడ్జెట్ కేటాయింపులపై ఆయనతో చర్చిస్తానని పవన్ అన్నారు. ఫిబ్రవరి 5న జరిగే తదుపరి సమావేశానికి పూర్తిస్థాయి ప్రణాళికలతో రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

## చాగోస్‌లా కావొద్దనే...

లండన్/దావోస్: గ్రీన్‌లాండ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు తాను చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సమర్థించుకున్నారు. "బ్రిటన్ వంటి దేశమే మారిషస్ నుంచి అప్పుడెప్పుడో కొనుగోలు చేసిన చాగోస్ దీవులపై అధికారాన్ని అకారణంగా తిరిగి ఆ దేశానికి వదిలేసుకుంటోంది. అక్కడి డీగో గార్షియా దీవుల్లో అమెరికాకు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన నావిక, బాంబర్ స్థావరాలున్నాయి. వాటి భద్రత ప్రశ్నార్థకంగా మారిందిప్పుడు. గ్రీన్‌లాండ్ విషయంలోనూ అలాంటిది జరగొద్దనే ఆ దీవి అమెరికా చేతిలో ఉండాలని చెబుతున్నాను" అని సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్‌సోషల్‌లో రాసుకొచ్చారు! 'నాటోకు చెందిన అత్యంత తెలివైన సభ్య దేశం' ఇలాంటి తెలివి తక్కువ పనికి దిగుతోందంటూ బ్రిటన్‌ను ఎద్దేవా కూడా చేశారాయన. "బ్రిటన్ కనబరిచిన ఈ బలహీనతను చైనా, రష్యా కచ్చితంగా గమనించే ఉంటాయి. గ్రీన్‌లాండ్‌పై మరింత దూకుడు పెంచే ఆలోచన కూడా చేస్తుండి ఉంటాయి" అని చెప్పుకొచ్చారు. ట్రంప్ వ్యాఖ్యలను బ్రిటన్ ఖండించింది. ాగోస్ దీవులను మారిషస్‌కు అప్పగించాలన్న నిర్ణయం పూర్తిగా సబబేనని పేర్కొంది. చాగోస్ దీవుల్ని రెండు శతాబ్దాల క్రితం మారిషస్ నుంచి బ్రిటన్ కారుచౌకగా కొనుగోలు చేసింది. వాటిని మారిషస్‌కు తిరిగిచ్చేలా, డీగో గార్షియా దీవిని మాత్రం 99 ఏళ్ల లీజుకు బ్రిటనే అట్టిపెట్టుకునేలా గతేడాది ఒప్పందం కుదిరింది. అప్పుడు దాన్ని స్వాగతించిన ట్రంప్ ఇప్పుడు మాత్రం తప్పుబడుతున్నారుద

## గ్యారంటీల ముసుగులో ప్రజాధనం దోపిడీ

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దీర్ఘకాలం పాటు విచారించడంపై తెలంగాణ రాజకీయాల్లో మరోసారి తీవ్ర దుమారం చెలరేగింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు ఏడు గంటల పాటు కొనసాగిన ఈ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో స్పందించారు. మంత్రుల అవినీతి, సీఎం బావమరిది కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనపై కక్షసాధింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన విచారణ సాయంత్రం వరకు కొనసాగింది. సిట్ అధికారులు ఎస్పీ నారాయణరెడ్డి, ఏసీపీ వెంకటగిరి హరీశ్‌రావును ప్రశ్నించారు. విచారణ సమయంలో హరీశ్‌రావు వెంట వచ్చిన న్యాయవాదులను పోలీస్ స్టేషన్‌లోకి అనుమతించకపోవడం వివాదాస్పదంగా మారింది. మరోవైపు జూబ్లీహిల్స్ పీఎస్ పరిసరాల్లో భారీగా పోలీసులు మోహరించి శాంతిభద్రతలను కట్టుదిట్టం చేశారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని సోమవారం సిట్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. జిల్లా పర్యటనలో ఉన్న హరీశ్‌రావుకు కోకాపేటలోని ఆయన నివాసంలో నోటీసులు అందజేశారు. విచారణ ముగిసిన వెంటనే మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు, ఈ మొత్తం వ్యవహారాన్ని రాజకీయ ప్రతీకారంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది వేల కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి పాల్పడ్డారని తాను బయటపెట్టినందుకే తనపై ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తీసుకొచ్చారని మండిపడ్డారు. సీఎం, ఆయన బావమరిది కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు మోపారని, దీనికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు.

## దావోస్‌లో తెలంగాణ రైజింగ్ దౌత్యం

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం తొలిరోజు వరుస భేటీలు నిర్వహించింది. అంతర్జాతీయంగా పేరొందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులతో రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మరోవైపు యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్‌మాగ్రీతో కూడా ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఫ్యూచర్ సిటీ గురించి చెప్పారు. ఈ భేటీల్లో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను సీఎం ఈ సందర్భంగా వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో తెలంగాణతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తెలిపారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఆసక్తితో ఉందన్నారు. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యంపై సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్‌పర్టైజ్' ఆసక్తి చూపింది. సీఎం రేవంత్‌తో ఆ సంస్థ ప్రెసిడెంట్, సీఈఓ మొహమ్మద్ ఆసిఫ్ భేటీ అయ్యారు. తమ సంస్థలో ఏటా సుమారు 5 వేల మంది నైపుణ్యం కలిగిన సిబ్బంది నియామకం జరుగుతోందని, యంగ్ ఇండియాతో భాగస్వామ్యం తమకు ఉపకరిస్తుందని చెప్పారు.

# బలవంతపు ట్రాఫిక్ చలానాలకు హైకోర్టు బ్రేక్



విజయ్ గోపాల్ వాదనలు వినిపిస్తూ, చట్టబద్ధమైన ప్రక్రియను పక్కనపెట్టి ట్రాఫిక్ పోలీసులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వాహనదారులు చలాన్ చెల్లించడానికి సిద్ధంగా లేకపోయినా, రోడ్డు మీదే ఒత్తిడి తెచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించిన హైకోర్టు, ట్రాఫిక్ పోలీసుల చర్యలపై స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేసింది. పెండింగ్ చలాన్‌లున్నాయనే కారణంతో వాహనాన్ని ఆపి, వాహనదారుడిపై ఒత్తిడి తెచ్చి డబ్బులు వసూలు చేయడం సరికాదని పేర్కొంది. వాహన తాళాలు లాక్కోవడం, వాహనాన్ని సీజ్ చేయడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ తరహా చర్యల వల్ల ప్రజల స్వేచ్ఛ, గౌరవం దెబ్బతింటుందని కోర్టు అభిప్రాయపడింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం, ట్రాఫిక్ పోలీసులు వాహనాన్ని ఆపిన సమయంలో వాహనదారు స్వచ్ఛందంగా పెండింగ్ చలాన్‌లు చెల్లించడానికి ముందుకు వస్తే మాత్రమే డబ్బులు వసూలు చేయాలి. వాహనదారుడిపై ఎలాంటి బలవంతం ఉండకూడదని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ వాహనదారుడు చలానా చెల్లించడానికి ఇష్టపడకపోతే, ట్రాఫిక్ పోలీసులు చట్ట ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. రోడ్డు మీదే వివాదం సృష్టించడం, వాహనదారుడిని ఇబ్బంది పెట్టడం సరైన విధానం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ ఆదేశాలతో ట్రాఫిక్ చలాన్‌ల వసూలు ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని న్యాయనిపుణులు అభిప్రాయ పడుతున్నారు. చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, ఆ తరువాత చలానా వసూలు చేయడం ద్వారా వ్యవస్థ మరింత క్రమబద్ధంగా మారుతుందని భావిస్తున్నారు. అలాగే, ఈ తీర్పు వాహనదారుల హక్కులను కాపాడే కీలక నిర్ణయంగా భావిస్తున్నారు. ఇటీవల పెండింగ్ చలాన్‌ల సంఖ్య పెరగడంతో, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ల పేరుతో వాహనదారులను ఆపి చలానాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ట్రాఫిక్ పోలీసులకు స్పష్టమైన మార్గదర్శకంగా నిలుస్తాయని భావిస్తున్నారు.

## నైనీ కోల్ టెండర్లపై సీబీఐ విచారణ డిమాండ్



తెలంగాణలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల రద్దు వ్యవహారం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర రాజకీయ, పరిపాలనా సంక్షోభంగా మారుతోంది. ఈ అంశంపై తెలంగాణ బీజేపీ సీనియర్ నేత రామచందర్ రావు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో చోటుచేసుకున్న పరిణామాలు కేవలం పరిపాలనా లోపాలు కావని, ప్రభుత్వంలోని అంతర్గత విభేదాలు, అవినీతి ధోరణులను స్పష్టంగా బయటపెడుతున్నాయని ఆయన విమర్శించారు. రామచందర్ రావు మాట్లాడుతూ, నైనీ కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య స్పష్టమైన విభేదాలు బయటపడ్డాయని అన్నారు. ప్రభుత్వ పెద్దలు తమ బంధువులు, సన్నిహితులకు లాభం చేకూర్చేలా గనుల కేటాయింపుకు కుట్ర పన్నారని ఆయన ఆరోపించారు. ప్రజల ఆస్తి అయిన బొగ్గు గనులను కొద్దిమంది ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలనే ఉద్దేశంతోనే ఈ టెండర్ల ప్రక్రియ రూపొందించారని పేర్కొన్నారు. అయితే, ఈ అక్రమాలపై మీడియాలో విస్తృతంగా కథనాలు వెలువడటంతో ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి లోనై, బయటపడతామనే భయంతోనే హడావుడిగా టెండర్లను రద్దు చేసిందని ఆయన ఎద్దేవా చేశారు. టెండర్ల రద్దుతో సమస్య ముగిసినట్టుగా ప్రభుత్వం భావించడం సరికాదని రామచందర్ రావు స్పష్టం చేశారు. ఇది కేవలం పైపై చర్య మాత్రమేనని, అసలు ఈ టెండర్ల వెనుక ఉన్న కుట్ర, నిర్ణయాలు తీసుకున్న వ్యక్తులు, లబ్ధిదారులెవరో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ వ్యవహారంలో భారీ స్థాయిలో క్విడ్ ప్రో కో (ుబఱఅ ూతీశీ ుబశీ) జరిగిందన్న అనుమానాలు బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. అందుకే దీనిపై రాష్ట్రస్థాయి విచారణ సరిపోదని, సీబీఐ లేదా ఇతర స్వతంత్ర కేంద్ర దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. రామచందర్ రావు అభిప్రాయం ప్రకారం, నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వ్యవహారం రాష్ట్ర ఆర్థిక వనరుల దుర్వినియోగానికి నిదర్శనం. బొగ్గు గనులు ప్రజల సంపద అని, వాటి కేటాయింపులో పారదర్శకత, న్యాయసూత్రాలు పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి, రాజకీయ ప్రయోజనాల కోసం, వ్యక్తిగత లాభాల కోసం నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు. బాధ్యులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని, చట్టం ముందు అందరూ సమానమేనని నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రామచందర్ రావు బీఆర్ఎస్ పార్టీపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్ల అంశంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక అర్హత బీఆర్ఎస్‌కు లేదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక అక్రమాలు, అవినీతి వ్యవహారాలు ఇప్పటికీ పూర్తిగా వెలుగులోకి రాలేదని ఆయన గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన దోపిడీపై సమగ్ర విచారణ జరగకుండానే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అయితే, రామచందర్ రావు మాటల్లో, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను చూపిస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే ధోరణిలో పెద్ద తేడా లేదని ఆయన ఆరోపించారు. రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను వంచించడం, వనరులను కొద్దిమంది చేతుల్లో పెట్టడం ఒకే తీరుగా కొనసాగుతోందని విమర్శించారు.

## టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా

'ఏపీలో ఉన్న టీం 11' ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా? అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం తాము ప్రయత్నిస్తుంటే, ఏపీకి రావొద్దని ఆ 'ఏడుపుగొట్టు టీం' కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతోందని ఆరోపించారు. కోడికత్తి, బాబాయి హత్య, ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ మాత్రమే వారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన, జ్యూరిచ్ లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, పరోక్ష విమర్శలు గుప్పించారు. "ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళితే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి. కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకి రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు. సీఎం చంద్రబాబు గారిని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. మళ్లీ క్రెడిట్ చోరీ అంటారు. టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి వస్తారా? కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లినీ, తల్లినీ గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి. రూ.700 కోట్ల ప్రజాధనంతో విశాఖలో ప్యాలస్ కట్టుకున్న క్రెడిట్ ఏడుపుగొట్టు టీంకి ఇవ్వాలి"

## పార్టీ వ్యవహారాల్లో... నబీన్ నా బాస్

చెందిన యువ నాయకుడు నితిన్ నబీన్ సిన్హా పార్టీ జాతీయ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు. మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమం ఇందుకు వేదికైంది. బీజేపీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో 45 ఏళ్ల నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ ప్రకటించారు. మేరకు సర్టిఫికెట్‌ను ఆయనకు అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఐదో అంతస్తులోని చాంబర్‌లో ప్రస్తుత అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా నుంచి నబీన్ లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు బీజేపీ అతిరథ మహారథులంతా కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి, నయాబ్ సింగ్ సైనీ, ప్రమోద్ సావంత్, ముఖ్యమంత్రి పేమా ఖండు తదితరులు వీరిలో ఉన్నారు. మోదీతో పాటు వారంతా నబీన్‌ను స్వయంగా అధ్యక్ష చాంబర్లోకి తోడ్కొని వెళ్లారు. బీజేపీ చరిత్రలో అతి పిన్న వయస్కుడైన అధ్యక్షునిగా, బిహార్ నుంచి వచ్చిన తొలి సారథిగా నబీన్ నిలిచారు. బీజేపీకి ఆయన 12వ అధ్యక్షుడు. నబీన్ ఎన్నికను చరిత్రాత్మక ఘట్టంగా నడ్డా అభివర్ణించారు. ఇంతకాలం తనకు అన్నివిధాలా సహకరించిన పార్టీ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన నబీన్‌కు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను నవతరానికి ప్రతినిధి (మిలీనియల్)గా అభివర్ణించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. "ప్రభుత్వ నేతగా, ప్రధానిగా ఎంత అనుభవమున్నా అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఇకపై పార్టీపరమైన వ్యవహారాల్లో నితిన్ నాకు బాస్" అని చెప్పారు. ఆయన్ను పదేపదే 'గౌరవనీ యులైన' అంటూ సంబోధించారు. "యువకుడైన నబీన్ శక్తియుక్తులు, వ్యవస్థాగత వ్యవహారాల్లో ఆయనకున్న అపార అనుభవం పార్టీకి ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ఇకపై ఆయన నోట వచ్చే ప్రతి మాటా మాకందరికీ నూతన దిశానిర్దేశం చేస్తుంది. పార్టీ భావి కార్యాచరణకు నబీన్ మార్గదర్శకత్వం వెలకట్టలేని ఆస్తి కానుంది" అన్నారు. "పార్టీ కార్యకర్తగా నేను కూడా నా పనితీరును ఎప్పటికప్పుడు నూతన అధ్యక్షునికే నివేదిస్తాను. నా పనితీరుకు సంబంధించిన రహస్య నివేదికను రాసేది ఆయనే. కనుక నబీన్ మార్గదర్శకత్వం కోసం ఎదురు చూస్తున్నా" అని మోదీ చెప్పుకొచ్చారు.

## ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఒకప్పుడు దావోస్‌కు వస్తే భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడి వాతావరణం చూస్తుంటే విజయవాడలోనో, తిరుపతిలోనో ఉన్నట్లు అనిపిస్తోంది. ఇది ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది" అని అన్నారు. ప్రపంచంలోని 195 దేశాల్లో తెలుగువారు ఉన్నారని, 148 దేశాల్లో ఎన్నార్టీ వ్యవస్థను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ప్రవాసాంధ్రులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే, ఒకరు ఉద్యోగం చేస్తూ మరొకరు వ్యాపారం ప్రారంభించండి. 'ఒన్ ఫ్యామిలీ-ఒన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనేది మన విధానం. ఏపీలో వ్యాపారాలకు అపార అవకాశాలున్నాయి" అని సూచించారు. ఎన్నార్టీలను ప్రోత్సహించేందుకు రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా అవసరమైన మార్గనిర్దేశం చేస్తామని హామీ ఇచ్చారు. 'గతంలో నేను విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు చాలామంది విమర్శించారు. కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది, అని ధీమా వ్యక్తం చేశారు. లోకేశ్, రామ్మోహన్ నాయుడు వంటి యువతకు ప్రభుత్వంలో, పార్టీలో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడంపై మాట్లాడుతూ, "విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించడం సాధ్యమా అని చాలామంది ఆందోళన చెందారు. కానీ కేవలం 18 నెలల కాలంలోనే రాష్ట్ర బ్రాండ్‌ను పునరుద్ధరించాం. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో ముందుకు వెళ్తున్నాం" అని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని తెలిపారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్ (రూ. 1 లక్ష కోట్లు), ఏఎం గ్రీన్ (10 బిలియన్ డాలర్లు) వంటి భారీ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని పేర్కొన్నారు. "ప్రస్తుతం రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడులపై కసరత్తు చేస్తున్నాం. ఇది పూర్తయితే 20 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని చెప్పారు. భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చంద్రబాబు తెలిపారు.



## ట్రాఫిక్ సిబ్బందికి గాగుల్స్ అందజేత



శేరిలింగంపల్లి, జనవరి 20(వాయిస్ టుడే): సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్, మంగళవారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లో గాగుల్స్ అందజేశారు. రోడ్లపై విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కి కాలుష్యం, ఎండ నుంచి రక్షణ కోసం గాగుల్స్ అందజేశామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంత రావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సబ్ ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సమస్యల నుండి విముక్తికి ఫ్లైఓవర్ లేదా అండర్ పాస్ నిర్మించాలి...

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందజేసిన అసోసియేషన్ సభ్యులు

శేరిలింగంపల్లి, జనవరి 20 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్, మసీదుబండ వెళ్ళే మార్గంలోని రైల్వే అండర్ పాస్ వద్ద పరిసర కాలనీవాసులతోపాటు, వాహనదారులు నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ లో చిక్కుకొని చాలా ఇబ్బందులు పడుతున్నారు . అయితే ఎన్నో ఏండ్లుగా ఉన్న ఈ జటిలమైన సమస్య త్వరితగతిన పరిష్కారనిమిత్తం కాలనీ వాసులు అందరూ ఏకమయ్యారు. చుట్టూ ఉన్న సుమారు 15 కాలనీల అసోసియేషన్ల సభ్యులు ఒక జేఏసీగా ఏర్పడి మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీని కలిసి సమస్యను వారికి విన్నవించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఒక ఫ్లైఓవర్ కానీ లేదా మరొక అండర్ పాస్ కానీ నిర్మించే విధంగాచర్యలుతీసుకోవలసిందిగా కోరారు.దానికి ఎమ్మెల్యే గాంధీ స్పందిస్తూ అది రైల్వే డిపార్ట్మెంట్ (ఎస్సీఆర్) కు సంబంధించిన అంశమని ఈ సమస్య పరిష్కారానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు. ప్రత్యామ్నాయంగా ఏ విధమైన చర్యలు తీసుకోగలమో అనేది రెండు రోజుల్లో తానే అందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత అధికారులను అక్కడికి పిలిపించి సమస్య పరిష్కారానికి తాత్కాలిక పరిష్కార మార్గాలు ఏవైనా ఉంటే అన్వేషిస్తామన్నారు.దీంతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందుల దృష్ట్యా శాశ్వత పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటామని గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వినాయకనగర్ కాలనీ ప్రెసిడెంట్ కనికిరెడ్డి , శారదానగర్ ప్రెసిడెంట్ త్రినాథ్ , సెక్రటరీ రంగారావు , ప్రకాష్ నగర్ నుండి వెంకటరెడ్డి , వైశాలినగర్ నుండి శాస్త్రి , శ్రీకాంత్ హాలీవుడ్ కాలనీ, పాపిరెడ్డి కాలనీ, శిల్పా ఎన్ క్లేవ్, ఉషోదయ ఎన్ క్లేవ్ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓయూ వీసీ ప్రో. కుమార్ ని అగౌరవపరిచి అవమానించిన తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):ఓయూ వీసీ అయ్యా జాగీరా అంటూ ఎస్సీ మాదిగ కులానికి చెందిన ఉన్నత విద్యావంతుడైన ఓయూ వీసీ ప్రో. కుమార్‌ని అగౌరవపరిచి అవమానించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలునీ తీవ్రంగా ఖండిస్తున్నాం, వీసీ కి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేస్తున్నాం. ఎమ్మెల్సీ హోదాలో ఉండి కనీసం అపాయింట్మెంట్ తీసుకోకుండా వీసీ ఆఫీసుకు వచ్చి మాదిగ వీసీని అవమానించడానీ మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం:వలిగొండ నరసింహ ఉస్మానియా యూనివర్సిటీ కి వందేళ్ల చరిత్రలో మొట్టమొదటిసారి కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొట్టమొదటిసారి మాదిగ కులానికి చెందిన ఉన్నత ఉన్నత విద్యావంతుడైన ప్రొఫెసర్ కుమార్ ని వీసీ గా నియమించడం జరిగింది . వీసీగా నియామకమైనప్పటి నుండి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విద్యా వ్యవస్థలో, సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి తెలంగాణలో ఉన్న మెజార్టీ వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు అత్యున్నతమైన విద్యను అందించడం కోసం యూనివర్సిటీలను బలోపేతం చేయడం కోసం కృషి చేస్తున్న క్రమంలో తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీని పునర్ వైభవం తీసుకురావడం కోసం కృషి చేస్తున్నటువంటి ,అట్టడుగు కులానికి చెందిన మాదిగ ప్రొఫెసర్ కుమార్ అవమానించేలా ఆయన చాంబర్ కి వెళ్లి వీసీ అయ్యా జాగిరా అంటూ మాట్లాడడం ఎమ్మెల్సీ గా ఉండి అది తగదని మీకు గుర్తు చేస్తున్నాం, మీరు మాట్లాడుతున్న ప్రొఫెసర్ .మనోహర్ తన చరిత్రలో ఏనాడు కూడా బీసీ హక్కుల గురించి గానీ విద్యార్థి, ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ స్టాపు వైపు నిలబడిన చరిత్ర లేదని మరి ముఖ్యంగా బీసీ బిడ్డ అయిన గత వీసీ ప్రో. రవీందర్ యాదవ్ పట్ల మీరు అంటున్న ప్రొఫెసర్.మనోహర్ వైఖరి తెలుసుకోగలరు, ఈ దేశంలో తరతరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలను విద్యకు దూరం చేసినటువంటి మనువాద వ్యవస్థ దాని వారసులైన ఆరచవతీతీచసచవతీతీచస్ ,ఏబీవీపీ వారికి వత్తాసు పలుకుతూ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకుంటున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల బిడ్డలను చదువుకు దూరం చేస్తూ యూనివర్సిటీలలో రీసెర్చ్ చేసే ఎస్సీ ఎస్టీ బీసీ పరిశోధక విద్యార్థులకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా గత దశాబ్ద కాలంగా ఫెలోషిప్స్ నిలిపివేస్తే ఏనాడు కూడా మీరంటున్న ప్రొఫెసర్ మనోహర్ స్పందించిన దాఖలాలు లేవు, కులాలు లేవని జాతీయవాదం పేరు మీద ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలను అణిచివేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ఆరచవతీతీచసచవతీతీచస్ బిజెపి మనువాద సిద్ధాంతాని మోసి ,నేడు తనను తాను రక్షించుకోవడం కోసం కుల ముసుకు వేసుకుంటున్న ప్రొఫెసర్ మనోహర్ మరియు ఆయను నడిపిస్తున్న భావజాలం పట్ల అప్రమత్తంగా ఉండండి, మరియు మీరు ఎమ్మెల్సీ అనే విషయం మర్చిపోవదనీ, అందరిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడి అవమానించినట్టు మా మాదిగ బిడ్డని అవమానిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మాదిగ విద్యార్థి యువత ఊరుకోరని హెచ్చరిస్తున్నారు.



## బిఆర్‌యస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇస్నాపూర్ గ్రామ బిఆర్‌యస్ మాజీ వార్డ్ సభ్యులు, నాయకులు

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆరచవతీతీచస్ పార్టీకి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యులు నారాయణ దాసు, సంపత్ రెడ్డిలతో పాటు నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్ నాయక్ మరియు వారి అనుచరులతో కలిసి సుమారు 50 మంది బీఆరచవతీతీచస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ఈ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, కాట శ్రీనివాస్ గౌడ్ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ద



## మూడు లక్షల రూపాయల విలువైన ఎల్ ఓ సిని అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన సీలి కుమారి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆరఫ్ ద్వారా మంజూరైన మూడు లక్షల రూపాయల విలువైన ఎలచవతీతీచసిని మంగళవారం సాయంత్రం పటాన్చెరులోని తన కార్యాలయంలో కుమారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటేష్, శ్రీ రాములు, మేరాజ్ ఖాన్, రామ్మోహన్, రాజు, పాల్గొన్నారు.



## యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన కార్యక్రమం

**మద్యం తాగి వాహనం నడపరాదు.**

**అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మేడిపల్లి ఎస్. హెచ్.ఓ. ఆర్ గోవింద్ రెడ్డి.**

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 20 : మంగళవారం రోజు మేడిపల్లి క్రోమా సెంటర్ వద్ద అర్రివ్ అలీవ్ రోడ్డు భద్రతా ప్రచారం మరియు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం--2026లో భాగంగా యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మేడిపల్లి పోలీస్ స్టేషన్ సీఐ ఆర్. గోవింద రెడ్డి, పాల్గొని మద్యం తాగి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలపై స్థానిక ప్రజలకు వివరించారు.మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమైనది. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా అనేక విలువైన ప్రాణాలు రోడ్డుపై పోతున్నాయి. మద్యం ప్రభావంతో డ్రైవర్ స్పందన శక్తి తగ్గిపోతుంది, నిర్ణయ సామర్థ్యం కోల్పోతాడు. చిన్న పొరపాటు కూడా పెద్ద ప్రమాదంగా మారుతుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేవలం ఒక చట్టపరమైన నేరం మాత్రమే కాదు, ఇది సమాజంపై చేసే ఘోరమైన దాడి. మీ కుటుంబం కోసం, సమాజ భద్రత కోసం మద్యం సేవించిన తర్వాత వాహనం నడపవద్దు. అవసరమైతే క్యాబ్, ఆటో లేదా స్నేహితుల సహాయం తీసుకోవాలి.

రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నియమాల పాటింపు ద్వారా మాత్రమే ప్రమాదాలను తగ్గించగలం అని మేడిపల్లి సీఐ ఆర్. గోవింద రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సింగ రావు, ఉదయ్ భాస్కర్, తిరుపతి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## నీలం మధు ముదిరాజ్ ఆలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం..

### లక్డారం అయ్యప్ప స్వామి స్లాబ్ నిర్మాణ పనులు పరిశీలన...

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని నూతన దేవాలయాల నిర్మాణానికి పురాతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ స్లాబ్ పనులను ఆయన పరిశీలించారు. అంతకుముందు కొబ్బరికాయ కొట్టి స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని తెలిపారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం లక్డారంలో చేపట్టడం సంతోషకరమన్నారు. ఇప్పటికే తనవంతుగా సహాయంగా ఆలయ నిర్మాణం కోసం విరాళం ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆలయ నిర్మాణానికి చొరవ తీసుకున్న ఆలయ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్‌యస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు : పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో బిఆర్‌యస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ఉర్సు ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో సౌహార్దం, శాంతి మరియు ఐక్యతను పెంపొందించే సంప్రదాయ కార్యక్రమాలని పేర్కొన్నారు. ప్రజలందరి శ్రేయస్సు, సుఖసంతోషాలు మరియు అభివృద్ధి కోసం ఇలాంటి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లియాకత్ అలీ, బషీర్, ఆదిత్య రెడ్డి,మైనారిటీ సోదరులు, MPR యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయనీ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి పటాన్చెరు డివిజన్ పరిధిలోని హజ్రత్ మురాద్ అలీ షా దర్గా లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు లియాకత్ అలీ, మొయిన్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు!

**అక్రమ నిర్మాణం పట్టించుకోని డిప్యూటీ కమిషనర్.**

**నిర్మాణాలు పూర్తయ్యాయి నోటీసులు ఇచ్చామన్న ఏసిపి**








బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 20 : జిహెచచవతీతీచంసి బోడుప్పల్ సర్కిల్ 10 లో అక్రమ షెడ్లు, కమర్షియల్ షెటర్స్ నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, శివారు మున్సిపల్ అయిన పీర్జాదిగూడ బోడుప్పల్ జిహెచచవతీతీచంసిలో విలీనమై బోడుప్పల్ సర్కిల్ గా రూపాంతరం చెందిన నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో పర్యవేక్షణ లోపించడంతో అక్రమ నిర్మాణాలను చేపడుతూ నిర్మాణదారులు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. బోడుప్పల్ సర్కిల్ 10 లోని చెంగిచెర్ల ప్రధాన రహదారిలో సర్వేనెంబర్ 65,ప్లాట్ నెం. 4, బొల్లిగూడ రోడ్ లోని కమర్షియల్ షెటర్స్ ఎలాంటి అనుమతులు లేకుండా భారీ కమర్షియల్ అక్రమ షెడ్ నిర్మించి గ్రైనేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ అక్రమ షెడ్ నిర్మాణంపై 2 జనవరి, 2026 బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇట్టి అక్రమ షెడ్ నిర్మాణంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కు మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ మిట్ట నరసయ్య గౌడ్ ఫిర్యాదు చేశారు.అక్రమ షెడ్ నిర్మాణంపై అసిస్టెంట్ సిటీ ప్లానర్ ను వివరణ కోరగా నిర్మాణం పూర్తయిందని, నోటీసు జారీ చేశామని సమాధానం ఇస్తూ సమస్యను దాటవేశారని తెలిపారు.

# పాత్రికేయుల సమస్యలపై పోరాటమే శరణ్యం



## ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్ పై శిక్షణ

పటాన్ చెరు, వాయిస్ టుడే న్యూస్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో జనవరి 19 నుంచి 23 వరకు 'ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్' పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో అధ్యాపకులు, విద్యార్థులు వాస్తవ-ప్రపంచ సెన్సార్ ఇంటర్ ఫేసింగ్ ను ఆచరణాత్మకంగా నేర్చుకుంటున్నారు. స్మార్ట్ ఎనర్జీ మానిటరింగ్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ గేట్ వే సొల్యూషన్స్ వంటి అప్లికేషన్లను అభివృద్ధి చేయడంలో ఈ నైపుణ్యాలను ఉపయోగిస్తారు. అంతేగాక, జాతీయ విద్యా విధానం 2023కు అనుగుణంగా పాఠ్యాంశాలను మెరుగుపరచడం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ఆవిష్కరణలపై నైపుణ్యం-ఆధారిత విద్యకు ఈ శిక్షణ ఉపకరించనుంది. బెంగళూరులోని పైటెక్ టెక్నికల్ మేనేజర్ గోపాల్, ఎంబెడెడ్ సాఫ్ట్ వేర్ డెవలపర్ హరీష్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ఈఈసీఈ అధ్యాపకులు, విద్యార్థులు ఇందులో చురుకుగా పాల్గొంటున్నారు. పైటెక్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి పర్యవేక్షణలో, డాక్టర్ పి.వి. రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భోగ. చంద్ర శేఖర్ అధ్యక్షతన కార్యవర్గం మరియు 16 మండలాల ా.ా.ు. లు మరియు కుటుంబ భరోసా ఇన్చార్జిలు అందరూ కలిపి సమావేశం నిర్వహించారు. మరియు సభ్యులందరికి మొమెంటో అందజేసి సన్మానించారు. ఫోటో గ్రాఫర్స్ అందరికి ఉపయోగ పడేలా సరికొత్త పథకాలు అమలు చేసిన ఘనత భోగ.చంద్ర శేఖర్ గారిది మరియు ప్రతి యొక్క ఫోటో గ్రాఫర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

### యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో గ్రాఫర్స్ కోసమే ఈ పథకం

రోజుకో రూపాయి పథకం365/- తో ఫోటో గ్రాఫర్స్ కి సహాయ కార్యక్రమం ఆవిష్కరించారు. ఇందులో జిల్లా అధ్యక్షులు భోగ. చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి చిల్లా.హరిరెడ్డి, కోశాధికారి తునికి.దశరత, రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అప్పలరెడ్డి, రాజు,గణేష్, నర్సింహరెడ్డి,యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె.శ్యామ్, జిల్లా ా=ా బేతి.రవి కుమార్ పాల్గొన్నారు. వివీర హాస్పిటల్ హయత్ నగర్ హైదరాబాద్ వారిచే హెల్త్ క్యాంపు నిర్వహించారు. జిల్లా ఫోటో గ్రాఫర్ లకు ఎల్లపుడు సహాయం చేస్తామని హాస్పిటల్ చెర్మెన్.ఉపేందర్ గౌడ్ మేనేజ్మెంట్ డైరెక్టర్.నాగబాబు తెలిపారు.



## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలుమంజూరు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రంలో వై.యస్.యన్ గార్డెన్స్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి వడ్డీ లేని ఋణాల చెక్కును పంపిణీ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృఢ సంకల్పంతో గత రెండు సంవత్సరాల నుండి మెప్మా ద్వారా స్త్రీ శక్తి మరియు స్త్రీల యొక్క ఆర్థిక బలోపేతానికి కొరకై కృషి చేయుచూ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో బాగంగా 375 మహిళా సంఘాలకు రూ.78,87,160 /-లు వడ్డీ లేని రుణాల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో వివిధ బ్యాంకులు మరియు స్త్రీ నిధి వారి సహకారముతో 179 సంఘాలకు రూ.15,29,00,000/-లు బ్యాంకు లింకేజీ చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేయడం జరిగింది.ఆలేరు మున్సిపాలిటీలొ 176 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని 1065 వీధి వ్యాపారులను గుర్తించి వారికి రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కావున మహిళా సంఘ సభ్యులు ప్రభుత్వం అందించిన లోన్లను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

- ప్రమాదం అంచున పత్రికా స్వేచ్ఛ
- సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- సంఘం బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం
- ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు






హైదరాబాద్, జనవరి 20: జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుందని, పోరాటాల ద్వారానే సమస్యలు సాధించుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు ఎదురవుతాయని, అందుకు జర్నలిస్టులు అప్రమత్తమై ఫెడరేషన్ నాయకత్వంలో పోరాటం చేసేందుకు

సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ రాంనగర్ లోని రాజ్ ఫంక్షన్ హాలులో టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు ప్రమాదపు అంచుల్లో ఉన్నాయని,పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, రివ్యూ కమిటీ పేరుతో కాలయాపన చేసి చివరికి జర్నలిస్టులకు ఆందోళన కలిగించే జీవో 252 జారీ చేసిందని అన్నారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టులకు కీలకమని, ఎందుకంటే అక్రెడిటేషన్ కార్డులను బాగా తగ్గిస్తారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేస్తామని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన పోరాటం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. మీడియా సంస్థలు, జర్నలిస్టుల జనాభా అధికంగా ఉన్న హైదరాబాద్ జిల్లాలో ఐక్యత కొరవడిందని, ఫెడరేషన్ ద్వారా జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేయాలని అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, సీనియర్ సభ్యులు బొల్లం శ్రీనివాస్, సీహెచ్ వీరారెడ్డి తదితరులు మాట్లాడుతూ, హైదరాబాద్ లోని ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులంతా కలిసిరావాలని, జర్నలిస్టుల సమస్యల సాధనకు రాబోయే రోజుల్లో నిర్వహించే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె. పాండు రంగారావు, నాగరాజు, యర్రమిల్లి రామారావు, రఘురాం, హెచ్ యూజే నాయకులు వర్కాల కృష్ణ, గజ్జల వీరేశం, ఎన్ సీహెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య పలువురు నూతన జర్నలిస్టులకు ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా సభ్యత్వం ఇచ్చారు.

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశంలో జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటైంది. కమిటీ కన్వీనర్గా వి. రవికుమార్(బీజే టీవీ), కో- కన్వీనర్లుగా గజ్జల వీరేశం(సాక్షి), బి. గోపాల్ (ఆంధ్రజ్యోతి), వర్కాల కృష్ణయ్య (నమస్తే తెలంగాణ), కె. నర్సింగ్ రావు(సూర్య), ఆర్. వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రభ), వి.శ్రీనివాస్(మనం బ్యూరో), రాజేష్ గౌడ్(వార్త), బి. శ్రీనివాస్(ప్రజాజ్యోతి), ఎం.శ్రీశైలం (వాయిస్ టుడే), ఆర్. శ్రీనివాస్ గౌడ్(సాక్షి డిజిటల్ న్యూస్), వెంకట్(యామ్స్ న్యూస్ ఇంగ్లీష్ డైలీ), సీహెచ్ బ్రహ్మం(ఏబీ న్యూస్), వేణుగోపాల్(హెచ్ డీఎస్), పి.సంతోష్(టీఆర్ 9 న్యూస్) తదితరులు అడ్ హక్ కమిటీలో ఉన్నారు.



## నాచారం దోమల నివారణ చర్యలు తీసుకోవాలి బీజేపీ నేతలు ధర్నా

### బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్

నాచారం (వాయిస్ టుడే):గత పది సంవత్సరాలనుండి బిఆరచవతీతీచస్ కార్పొరేటర్ గా ఉంటూ నాచారం ప్రజలకు చేసింది ఏమీ లేదని బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్ ఎద్దేవ చేశారు.నాచారం ప్రధాన రహదారి వద్ద బిజెపి నాయకుడు గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ టిఆరచవతీతీచస్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఎన్నికల సమయంలో నాచారంలో దోమల బెడద లేకుండా చేస్తానని తన మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది.నాచారంలోని ఎర్రకుంట చెరువు,పటేల్ కుంట చెరువులోని గుర్రపు డెక్క తొలగించకుండా కార్పొరేటర్, ఎమ్మెల్యే కాలయాపన చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. గుర్రపు డెక్క తొలగించకపోవడం వల్ల నాచారం ప్రజలు డెంగ్యూ మలేరియా జ్వరాలతో బాధపడుతున్నారు.ఎర్రగుంట పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగించేంతవరకు నిరసన దీక్ష చేపడతామని ఈ సందర్భంగా అధికారులను స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యేలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, రాజి రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,గంధమల్ల గోపి, మొర నర్సింహా రెడ్డి,సురేందర్,యాది రెడ్డి,నవీన్ చింటు,బాలరాజ్,దత్తు,శేఖర్ గుప్తా,క్రాంతికుమార్, నర్సింహాగౌడ్, సురేష్, సుభాష్,శ్రీనివాస్ కుంటి,మంజులవాణి, కళావతి, పార్వతి మరియు ఇతర నాయకులు స్థానికులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



నాచారం (వాయిస్ టుడే ):వాసవి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా లాలాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లాలాపేట్ లోని శాంతినగర్ రామాలయంలో వాసవిమాత కు అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి, వాసవి చరిత్రను పఠించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షుడు నేతి రాములు గుప్తా, అధ్యక్షుడు మడిపడిగ శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్ గుప్తా, పందిరి సాంబశివరావు గుప్తా తోపాటు కార్యవర్గ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## "కలిసి చదువుకోవడమే కాదు" కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటాం

### స్నేహితురాలికి ఆపద ఉందని తెలుసుకొని ఆర్థిక సాయం అందజేసిన తోటి స్నేహితులు



హైదరాబాద్, జనవరి 20: మైలార్ దేవ్ పల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో కలిసి చదువుకున్న తోటి విద్యార్థిని, నేడు కష్టాల్లో ఉందని తెలుసుకొని మిత్రులు అందరు కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. 2000- 2001 బ్యాచ్ పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత కలిసి సిల్వర్ జూబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా అందరం కలిసి సహాయం చేసుకోవాలి, ఒకరికొకరు అని తీర్మానించుకున్నారు. తమతోపాటు చిన్నప్పుడు చదువుకున్న ఒకరికి ఆపద ఉందని చెప్పగానే అందరూ కలిసి ఆర్థిక సహాయం (86,000) చేశారు.



సిట్ విచారణ అనంతరం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు చేరుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకి ఘన స్వాగతం లభించింది. మంగళవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో బిఆర్‌యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావును , హరీష్‌రావును రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆత్మీయంగా కలిశారు.

- హైదరాబాద్ (వాయిస్ టుడే)



## యువత రాజకీయాల్లోకి రావాలి: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,జనవరి 20: తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ యువత రాజకీయాలకు రావాలని, రాజకీయాల్లోకి వచ్చే ప్రతి యువతకు తన మద్దతు ఎప్పుడు ఉంటుందని ప్రజలకు మేలు చేయాలన తపన అందరికీ ఉండదని, రాజకీయాల్లో ప్రత్యర్థులను తట్టుకొని నిలబడడం చాలా అవసరమని,,జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని జర్నలిస్టు సమాజానికి మార్గదర్శకులు గా ఉండాలని, జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల అందించాలని, వాస్తవాలను ధైర్యంగా పత్రికల్లో రాసే జర్నలిస్టులు చాలా తక్కువగా ఉంటారని, అవినీతి అక్రమాల పట్ల గలాన్ని గట్టిగా వినిపించి ప్రశ్నించే తత్వం ఒక జర్నలిస్టు లకే ఉంటుందని జర్నలిస్టు సోదరుడు కీర్తి సంతోష్ రాజ్ కు ఈ సందర్భంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు శ్రీవాణి,రంగు శేఖర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఎంపీ వద్దిరాజు నివాసానికి మాజీ మంత్రులు, ప్రముఖుల మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్ (వాయిస్ టుడే) : బీఆరచవతీతీచస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసాన్ని మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తదితర ప్రముఖులు సందర్శించారు. ఎంపీ రవిచంద్ర ఆహ్వానం మేరకు వారు మంగళవారం మధ్యాహ్నం ఆయన నివాసానికి విచ్చేసి స్నేహపూర్వక వాతావరణంలో భోజనం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్, జగిత్యాల మాజీ జెడ్పీ చైర్‌పర్సన్లు తుల ఉమ, దావా వసంత, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్రా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## డైరీ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ఆహ్వానం

హైదరాబాద్ (వాయిస్ టుడే) : మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణతో పాటు ఇటీవల గెలిచిన సర్పంచుల సత్కార కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీ ఆదివారం హైదరాబాద్‌లోని సిక్ విలేజ్ డైమండ్ పాయింట్ సమీపంలో ఉన్న శ్రీరాజరాజేశ్వరి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావలసిందిగా రాజ్యసభ సభ్యులు, సంఘం గౌరవాధ్యక్షులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్‌తో పాటు ఇతర ప్రముఖులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ దావా వసంత పటేల్, డైరీ కమిటీ చైర్మన్, సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళరావు లక్ష్మణ్ పటేల్, ఉపాధ్యక్షులు పర్వతం సతీష్ కుమార్ పటేల్, వాసాల వెంకటేశ్వర్లు పటేల్, రాష్ట్ర మహిళా నాయకురాలు మంజుల పటేల్, రాష్ట్ర కాపు సంఘం నాయకులు కాసారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

హైదరాబాద్ (వాయిస్ టుడే) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్, గంగారం బస్ స్టాప్ సమీపంలోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ తెలంగాణ మెడికల్ డైరెక్టర్ రతన కుమార్, జీఎమ్. నవీన్, ఆపరేషన్ మేనేజర్స్ అభిలాష్, సందీప్ ల ఆధ్వర్యంలో కంటి చూపు ఎంత విలువైనదో తెలియపరుస్తూ, కంటి పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ యాజమాన్యం వారు మాట్లాడుతూ, సర్వేంద్రియానాం నయనం ప్రదానం కావున ఫిబ్రవరి 18వ తారీకు వరకు నవత ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్, వోల్వో డ్రైవర్స్, ఓలా, ఉబర్ ఆటో డ్రైవర్స్ కు, సమాజ సేవలో భాగంగా సమాచార వారధులుగా సేవలందిస్తున్న పత్రికా ప్రతినిధులకు ఉచిత కంటి పరీక్షలను నిర్వహిస్తున్నామని, ఈ సదుపాయాన్ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో నవత ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు, వోల్వో డ్రైవర్లు, ఓలా, ఉబర్ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## సూరారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బదిలీ చేయవలసిందిగా విన్నపం



కుత్బుల్లాపూర్ జనవరి 20(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రస్తుతం సూరారం చౌరస్తా లో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని జిహెచచవతీతీచంసి సర్కిల్ బహదూర్ పల్లి డివిజన్ ప్రాంతానికి బదిలీ చేయవలసిందిగా ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు మైనంపల్లి హనుమంతరావు కోరిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రస్తుతం సూరారం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉన్న ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు నెలకొని ఉన్నాయి ప్రతిరోజు కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది రోడ్డు వెడల్పు తక్కువగా ఉండడం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల ట్రాఫిక్ జాములు తరచూ జరుగుతున్నాయన్నారు. జోనల్ కమిషనర్ సందీప్ జో మాట్లాడిన మైనంపల్లి హనుమంతరావు వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జోనల్ కమిషనర్ వారికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాధు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ ఆకుల ప్రేమ్ కుమార్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని

### మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్

కరీంనగర్,జనవరి 20 (వాయిస్ టుడే): పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పురపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ,నామినేషన్ల స్వీకరణ,నామినేషన్ పరిశీలన,పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని,ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కెమరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన,కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు.ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని,సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో 3 మున్సిపాలిటీలు,1 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.పూర్తి పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి-పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మేర పోలింగ్ బ్యాలెట్ బాక్సులు,అవసరమైన పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు,రూట్ అధికారులు,ఇతర సిబ్బంది సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో టీఆర్పీ చేరికల జోష్

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు.**

**కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీఆర్పీ జెండా ఎగురవేస్తాం.**

**టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా.**



కరీంనగర్,జనవరి20(వాయిస్ టుడే): కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో అత్యధిక డివిజన్లలో గెలిసి పార్టీ సత్తా చాటాలని టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషాబికార్యకర్తలకు పిలుపునిచ్చారు.జిల్లా టీఆర్పీ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు వాజిద్,టౌన్ అధ్యక్షులు ఆర్షత్ బిన్ అలీ,టౌన్ మహిళా అధ్యక్షురాలు జింక లావణ్య ఆధ్వర్యంలో చేరిన కార్యకర్తలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 96శాతం ఉన్న బీసీ ఎస్సి ఎస్టీ మైనారిటీలు 4శాతం ఉన్న అగ్రవర్ణాల జెండాలు మోసి, వారికి జేజేలు కొట్టి వారి కింద బానిసగా బ్రతికామని,ఇక తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు ఏ రాజకీయ పార్టీ న్యాయం చేయదని హితవు పలికారు.అగ్రవర్ణాల పెత్తనాన్ని అణిచివేసి బీసీ రాజ్యాధికారాన్ని సాదించుకోవాలనే సంకల్పంతో ప్రజల గొంతుక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీఆర్పీ పార్టీని అవిర్భవించారని అన్నారు.బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వం కోర్టు కేసులను బూచీగా చూపిస్తూ రాష్టంలో అత్యధిక జనాభా ప్రాతిపదిక కలిగిన బీసీలను మోసం చేసి,పాత పద్దతిలో మున్సిపల్ ఎన్నికల్లో వెళ్లడం సిగ్గుచేటని అన్నారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్టంలో ఒక కొత్త రాజకీయ నాయకత్వాన్ని సృష్టిస్తామని తెలుపుతూ ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీలు ముందుకు రావాలని ప్రధానంగా యువత భారీగా రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీఆర్పీ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కష్టపడాలి, ప్రతి డివిజన్లలో టీఆర్పీ సత్తా చాటాలని అఖిల్ పాషా సూచన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చాంద్ పాషా,జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ వాజిద్,టౌన్ ప్రెసిడెంట్ ఆర్షత్,టౌన్ మహిళ అధ్యక్షురాలు జింక లావణ్య, సోషల్ మీడియా కన్వీనర్ మహబూబ్ అలీ పాల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,జనవరి 20 (వాయిస్ టుడే):ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు కవాతు మైదానంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు.విద్యుత్,ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, చిన్నారులు ఎక్కువ సంఖ్యలో వేడుకలకు హాజరయ్యేలా చూడాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు.108,102, బాల రక్షక్,సఖి వాహనాలను ప్రదర్శనలో ఉంచాలన్నారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఉత్తమ సేవలు అందించిన సిబ్బంది పేర్లను పరిశీలించి నివేదికలు పంపాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పోలీస్ కవాతు మైదానంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పోలీస్ బందోబస్తు తో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భగాయత్‌లో అభివృద్ధి పనులకై కదిలిన యంత్రాంగం

**లే అవుట్‌లో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డితో ం కలిసి అధికారుల పర్యటన**

**హెచ్‌ఎండీఏ కమిషనర్‌ను పరమేశ్వర్ రెడ్డి కలువడంతోనే కదిలిన యంత్రాంగం**

**రూ.10 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్, రూ.3 కోట్లతో కమ్యూనిటీ హాల్, రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు**

**హెచ్‌ఎండీఏ లేఔట్‌లో పార్వతీ పరమేశ్వరులతోనే అభివృద్ధి... ప్రతి ఒక్కరు వారికే సహకరించండి... అభివృద్ధికు బాసటగా నిలవండి.**

ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ భగాయతులో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఇదే కాకుండా ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అభివృద్ధి పనులకు మోక్షం లభించనుంది. హెచ్‌ఎండీఏ లే అవుట్ లో వాటర్



వర్క్స్, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పర్యటించారు. లే అవుట్ లోని వీధులలో విస్తృతంగా తిరిగారు. దీనికంతటికి ప్రధాన కారణం సోమవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ కలిసి లే అవుట్ లోని సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, రహదారుల మరమ్మతులు, తదితర అంశాలను గురించి వివరించడమే. దీంతో హెచ్‌ఎండీఏ, వాటర్ వర్క్స్, జీహెచ్‌ఎంసీ అధికారులు సమన్వయంతో భగాయత్‌లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డితో కలిసి కాలనీలలో విస్తృతంగా తిరుగుతూ కాలనీ వాసుల సమక్షంలోనే పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి సకాలంలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టుగా అధికారులు తెలిపారు. ఈలోపు రహదారుల మరమ్మతు పనులను చేయించనున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో హెచచవతీతీచండిఏ డిఈ సత్యప్రసాద్, ఏఈ వెంకటేష్ , జీహెచ్‌ఎంసి డిఈ వెన్నెల్ గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్, ఎలక్ట్రిక్కల్ డిఈ అనిత,సానిటేషన్ ఏఈ పుష్పలత, ఉప్పల్ బాగాయత్ కాలనీ సభ్యులు సుధాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి రాంచందర్ రెడ్డి,వంశీదర్ రెడ్డి , సూర్య గోపాల్, శ్రీపతి రావు,ఈగ సంతోష్ ముదిరాజ్,నిధనకవి సుధాకర్,పూజల ప్రభాకర్, సోమ్ జంగయ్య,సల్లా ప్రభాకర్ రెడ్డి,విప్లవ్ రెడ్డి,బండారి శ్రీనివాస్ గౌడ్,సచిత్, రవీందర్ రావు, చారి,విజయ్,చంద్రశేఖర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి,రంగనాథ్, అంజి రెడ్డి,అర్షద్, మహేష్, మూర్తి,వినయ్, దుర్గ ప్రసాద్, నవీన్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభం

### ఝరాసంగం మండల విద్య అధికారి శ్రీనివాస్

ఝరాసంగం జనవరి 20 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రమైనబిడేకన్న ఈరోజు అనగా నాడు ప్రాథమికోన్నత పాఠశాల బిడేకన్న యందు పూర్వ ప్రాథమిక తరగతులు (pre primary classes) ను. మండల విద్యాధికారి శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోరక్ నాథ్ గ్రామ సర్పంచ్ రవీందర్ , ఉప సర్పంచ్ మధుకర్ , మాజీ మండల అధ్యక్షులు దేవదాసు , అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు మతి మౌనిక. గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది బాల్ శెట్టి , శ్రీమతి శ్రీదేవి , స్వరూప రాణి. సబియా.పాల్గొన్నారు.



## జాతర్లకు ఇబ్బంది లేకుండా చర్యలు!

### - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-20 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల రంగనాయక స్వామి ఆలయ ప్రదేశం వద్ద మానేరు తీరంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, భక్తులకు వసతి, మంచినీరు, స్నానపు ఘట్టాలు, దేవతల గద్దెల క్యూ లైన్లు పరిశీలించారు. అనంతరం జాతర ప్రదేశం వరకు ఒక కోటి రూపాయలతో నిర్మించిన తారు రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నీరుకుల్ల తో పాటు నియోజకవర్గంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నియోజకవర్గం లోని నారాయణ పూర్, తూరకలమద్ది కుంట, కోలానూరు, హనుమంతునిపేట, పెద్దరాత్ పల్లి, మిర్జంపేట గ్రామాలలో ఏడు చోట్ల ఒక కోటి చొప్పున తారు రోడ్లు నిర్మించామని తెలిపారు. నీరుకుల్లా సమ్మక్క జాతరకు దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. కోమండ్లపల్లె మీదుగా సుల్తానాబాద్ రాజీవ్ రహదారి వరకు కూడా రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చెర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల మినిపల ప్రకాష్ రావు, పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నయాక్ దామోదర్ రావు దేవాదాయ శాఖ ఈవో శంకర్, జాతర కమిటీ చైర్మన్, పొన్నం చంద్రయ్య గౌడ్, గ్రామ సర్పంచ్, కాంపెల్లి సతీష్,ఉప సర్పంచ్, దాసరి సతీష్, కోటగిరి విజేందర్,కోటగిరి రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కన్యకా పరమేశ్వరి, వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

### వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం

మక్తల్ జనవరి 20 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నేడు మార్గశుద్ధ విధియ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని ఉదయం వాసవి మాతకు అభిషేకం, కుంకుమార్చన, లలిత సహస్రనామావళి, వాసవి మాత పారాయణం ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలు, అన్నప్రసాద వితరణ చేశారు. పెద్దలు మాట్లాడుతూ.. వాసవి మాత ని దర్శించుకున్న వారికి కోరికలు నెరవేరాయని సాక్షాత్తు అమ్మవారి ఇక్కడ కొలువైందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అలాగే పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమం లో సుమారు 150 నుండి 200 మంది పాల్గొని అన్నదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,వాసవి,వనిత క్లబ్ సభ్యులు, ఎండోమెంట్ ఈఓ,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించిన వైద్యుల అంజన్ కుమార్

**సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకు పార్టీ సింబల్ తో పోటీ చేసే అవకాశం.**

**కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు తప్పక న్యాయం**

**కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్**




కరీంనగర్,జనవరి 20(వాయిస్ టుడే) కార్పొరేషన్ పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న నేతల నుండి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పంచాయతీరాజ్ సంఘటన చైర్మన్ మడుపు మోహన్,పలువురు నేతలతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ పార్టీ శ్రేణుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సిద్ధం చేసి,తుది జాబితాను టీపీసీసీకి పంపించడం జరుగుతుందని,సర్వేలో ఆధారంగా పిసిసి గెలుపు గుర్రాలను ఎంపిక చేసి కాంగ్రెస్ పార్టీ టికెట్ ద్వారా పోటీ చేయడానికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలియజేస్తూ,దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 22 మధ్యాహ్నం1గం.ల వరకు అవకాశం కల్పిస్తున్నామని ఆశావహులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటి ఉన్న కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# హరీష్‌రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని అంబేద్కర్‌కు వినతి పత్రం

**నిరసన తెలిపిన బి ఆర్ యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ అన్వర్ పాషా ఐలేని మల్లికార్జున్ రెడ్డి..**



సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. హరీష్ రావుపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి...

ప్రజల కోసం గొంతెత్తి మాట్లాడే బిఆర్‌యస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుంది. బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి పట్టణ అధ్యక్షులు ఎమ్ ఏ అన్వర్ పాషా

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం గుంతెత్తి మాట్లేడే బి ఆర్ యస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు పై కక్ష సాధింపు చర్యలకు దిగుతుంది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజల దృష్టి మళ్ళించేశీదుకు బి ఆర్ యస్ పార్టీ నాయకుల పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టుతు భయభ్రాంతులకు గురి చేయడానికి ప్రయత్నం చేస్తుంది కొద్దీ రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో బి ఆర్ యస్ పార్టీ నాయకుల గొంతులు నొక్కి ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానల పై మాట్లాడ కుండా చేయడం మే రేవంత్ సర్కార్ పని పెట్టుకుంది బి ఆర్ యస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరింపులకు గురి చేసిన భయపడదు అని తెలుసుకోవాలి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకీ వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసింది కానీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అని ప్రశ్నినిస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పకోవడం తప్ప రైతులకు చేసింది ఏమి లేదు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం ప్రచార అర్బటాలు చేయడం కానీ పేద ప్రజలకు ఓరుగపెట్టింది ఏమి లేదు ప్రభుత్వ రెండు సంవత్సరాల కాలం లో కేవలం కే సి ఆర్ పై ఆరోపణలతో కాలం గడిపింది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మా పాలన లో కక్ష సాధింపు లు ఉండవు అని చెప్పుకుంటూ మరో పక్క ప్రజల కోసం వాస్తవాలు మాట్లేడే నాయకులను అక్రమ కేసు ల తో వేదిస్తుంది కనీసం ప్రభుత్వం ఇప్పటి కైన ప్రజా పరిపాలన పై దృష్టి పెట్టి ప్రజా సమస్య లు పరిష్కారించాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా బి ఆర్ యస్ పార్టీ నాయకుల పై కక్ష సాధింపు చర్యలు మానుకోకపోతే బి ఆర్ యస్ పార్టీ పోరాడుతుంది అని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి పట్టణ అధ్యక్షులు ఎమ్ ఏ అన్వర్ పాషా బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు బీలునాయక్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ బూర వెంకన్న గౌడ్ చిత్తారి శ్రీనివాస్ వాల నవీన్ గందే చిరంజీవి కుడితాటి భాస్కర్ యాస శ్రీనివాస్ మేకల వికాస్ యాదవ్ పిట్టల జ్యోతి బస్ బోల్లీ శ్రీనివాస్ పూదరి రవీందర్ గౌడ్ థామస్ కందుకూరి సతీష్ జేరిపోతుల సునీత థామస్ తదితరులు పాల్గొన్నారు



## ఉల్లంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

### గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు. . పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు

చిగురుమామిడి, జనవరి 20 (వాయిస్ టుడే) : గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఉల్లంపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో ఈ శిబిరం విజయవంతంగా కొనసాగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు షుగర్, బీపీ పరీక్షలు, మహిళల ఆరోగ్య పరీక్షలు, చిన్నపిల్లల వైద్య పరీక్షలు నిర్వహించారు. అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సులు, ఆరోగ్య సిబ్బంది శ్రద్ధతో పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణ, జీవనశైలి మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించే సూచనలు అందించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, పేద కుటుంబాలకు చెందిన వారు ఈ శిబిరాన్ని విస్తృతంగా వినియోగించుకున్నారు. గ్రామంలోనే ఈ తరహా వైద్య శిబిరం నిర్వహించడంతో ఆసుపత్రులకు వెళ్లే ఖర్చు, సమయం ఆదా అయిందని గ్రామస్తులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజారోగ్య కార్యక్రమాల్లో ఇది ఒక కీలక అడుగుగా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి ప్రముఖ వైద్యురాలు డా. లక్ష్మి ప్రసన్న, ఏఎన్?ఎంలు ధనలక్ష్మి, స్వరూప, వార్డు సభ్యులు కొత్త మధు, కానవేణి రజినికాంత్, కోల రజిత, ఆశా వర్కర్లు సంధ్య, సుజాత, సుగుణతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు సహకారం అందించారు. మొత్తంగా ఉల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## చిగురుమామిడి మండలకేంద్రంలో విద్యుత్ సమస్యలపై సమీక్ష



చిగురుమామిడి, జనవరి 20 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండలకేంద్రంలో సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ వీధులలో పర్యటించి, విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో భద్రత దృష్ట్యా నూతన సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే అన్ని వాడల్లో విద్యుత్ స్తంభాలు లేని ప్రాంతాల్లో కొత్తగా కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడం, లూజు లైన్లు ఉన్నచోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

గ్రామంలో ప్రస్తుతం మొత్తం 43 నూతన కరెంట్ స్తంభాల అవసరం ఉందని గుర్తించిన పాలకవర్గం, వాటి నిర్మాణానికి గ్రామపంచాయతీ తీర్మానం చేసి సంబంధిత విద్యుత్ అధికారులకు పంపినట్లు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత సురక్షితంగా, అంతరాయం లేకుండా ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని గ్రామపంచాయతీ పాలకవర్గం స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ, విద్యుత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి కాల్వ రమేష్, ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి, వార్డు సభ్యులు పన్యాల అన్నపూర్ణ, పోతర్ల శివాంజనేయులు, పోతరవేణి అనిల్, నాగేల్లి హరీష్, కనుమల్ల లావణ్య, రాకం అనిల్ కుమార్, రాకం అంజమ్మ, చెరుకు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల గౌరవమే ప్రభుత్వ విధానం

**- సుల్తానాబాద్‌లో అభివృద్ధి జోరు**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి 20 (వాయిస్ టుడే): సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు, వడ్డీ లేని రుణాల యాభై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల నాలుగు వందల డెబ్బై రూపాయల విలువ గల చెక్కుల పంపిణీ మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ చీరలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆరచవతీతీచస్ పార్టీ అభివృద్ధిని మరిచి పాలన కొనసాగించిందని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించిన దాఖలాలు లేవని గతంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం వడ్డీ లేని రుణాలు అందించి వారిని ఉన్నత స్థితికి తీసుకువచ్చేలా కృషి చేశారని అనంతరం వచ్చిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మహిళలను సోదరీమణులను మరిచిపోయిందన్నారు. మహిళలకు బతుకమ్మ పేరుతో అందించిన చీరలను సోదరీమణులు ఏ ఒక్కరూ ధరించిన దాఖలాలు లేవని వారు ఇచ్చిన చీరలు ఎక్కడ కనిపించే ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలకు గర్వంగా తలెత్తుకునేలా ఉండే చీరలను పంపిణీ చేస్తున్నారని సూచించారు. అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షల కు పెంచారని, అడిగినవారికి కాదనకుండా రేషన్ కార్డులను అందించారని, రైతులకు రుణమాఫీ తో పాటు సన్న వడ్లకు బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలందరికీ సన్నబియ్యాన్ని అందించి అండగా నిలుస్తున్నారని సూచించారు. గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో సుల్తానాబాద్ పట్టణాన్ని భ్రష్టు పట్టించి ఇక్కడి పాత తాలూకా కార్యాలయాలను సైతం తరలించకపోయినా ప్రభుత్వం బిఆరచవతీతీచస్ ప్రభుత్వం అన్నారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని నియోజకవర్గంలో బస్సు డిపోను ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని పాత వార్డులలో రోడ్లు హైదరాబాద్ రోడ్లను తలపించేవిగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని తాము అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు అందించామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాల కాలంలోనే ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చామని సూచించారు. దేశంలోనే ఐదు లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. ప్రజలకు సన్న బియ్యం అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పట్టణంలో చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నామని మహిళా సోదరీమణులు బతుకమ్మ ఆడిన అనంతరం చెరువులో నిమజ్జనం చేసేందుకు వెళ్లే ప్రాంతాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడినుండి తరలించుకుపోయిన కార్యాలయాలను తిరిగి తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో ఆర్ అండ్ బి ని ఎనిమిది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అత్యంత ఆధునికరం గా సుందరీ కరణ నగరంగా అభివృద్ధి పరచమన్నారు. గతంలో ఐదుసార్లు టిఆరచవతీతీచస్ పార్టీకి ఓట్లు వేసిన పాపానికి సుల్తానాబాద్ ను భ్రష్టు పట్టించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే సంక్షేమ కార్యక్రమాలలో దూసుకు పోయామని తెలిపారు. మరో మూడు సంవత్సరాలు కాలం ఉందని మరో ఐదు సంవత్సరాలు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలందరూ ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా అండగా వ్యవహరించాలన్నారు. అభివృద్ధి పరచడం తన వద్దని ప్రశ్నించి అభివృద్ధిని కోరడం ప్రజల వంతని అభివృద్ధి పరిచేందుకే ముందుంటానని అన్నారు. టిఆరచవతీతీచస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి విజయకేతనం ఎగురవేయాలని సూచించారు. అనంతరం వడ్డీ లేని రుణాలుయాభై ఎనిమిది లక్షల చెక్కును మహిళా గ్రూప్ సభ్యులకు అందించారు నూట నలభై ఆరు గ్రూపులకు తిరిగి వచ్చిన రుణాన్ని అందించారు రెండు వేల ఇరవై మూడు రెండు వేల ఇరవై ఐదు వరకు మహిళ శక్తి ఐదు వందల ఇరవై ఎనిమిది సంఘ సభ్యులకు అందించారు అనంతరం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తాహసిల్దార్ బషీరొద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, పార్టీ శ్రేణులు శ్రీగిరి శ్రీనివాస్, బిరుదు సమత కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, ఊట్ల వరప్రసాద్, అంతటి పుష్పలత, మమ్మద్ నిషాద్ రఫీక్, అమిరి శెట్టి రాజలింగం, ముస్త్యాల రవీందర్ గరిగే శ్రీనివాస్ కుమార్ కిషోర్ న్యాతరి శ్యాంసుందర్ , కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి గాదాసు రవీందర్, చింతల రాజు దున్నపోతుల రాజయ్య తొర్రికొండ ప్రభాకర్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

# ప్రజల ప్రాణాలు కాపాడేందుకే పోలీసులు

**హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చు**

**అరైవ్ అలైవ్--2026 రోడ్డు భద్రతపై అవగాహన**

**మాడ్గులపల్లి ఎస్ ఐ కృష్ణయ్య**




మాడ్గులపల్లి జనవరి 20 (వాయిస్ టుడే ): శిక్షించడానికి కాదని, ప్రజల ప్రాణాలు కాపాడుతానికే పోలీసులు విధులు నిర్వహిస్తారని రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా మాడ్గులపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో " అరైవ్ అలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా యువత కు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్ ఐ మాట్లాడుతూ బైక్ పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పకుండా ధరించాలని, ఒకవేళ ప్రమాదానికి గురైతే ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అనేకమంది రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా పరిధిలో గత సంవత్సరం నమోదైన గణాంకాల ప్రకారం జిల్లాలో సుమారు 900నుంచి 950 వరకూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, అందులో దాదాపు 360మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ మరణాల్లో సుమారు 90శాతం మంది ద్విచక్ర వాహనదారులే కాగా, వారిలో హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని వెల్లడించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఎంతో ఎక్కువగా ఉంటుందని, హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన సాధనమని స్పష్టం చేశారు. అలాగే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంకెన్ డ్రైవ్), ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటి అంశాలను ఎస్పీ వివరించారు. ఇవన్నీ నియంత్రిస్తే ప్రమాదాల శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. 18ఏళ్లు నిండకముందే వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపితే కేవలం డ్రైవర్?కే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తే తాము సురక్షితంగా ఉండటమే కాకుండా, ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వావు అవుతామని అన్నారు. పోలీసులు శిక్షించడానికి కాదు, ప్రజల ప్రాణాలను కాపాడేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో మానసిక రోగి హల్ చల్
## భయం గుప్పెట్లో పట్టణ ప్రజలు....

### నగ్నంగా తిరుగుతూ బాటసారులపై దాడులు అధికారులు స్పందించాలని వేడుకోలు



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 20 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గత కొన్ని రోజులుగా మానసిక రోగి తన స్పృహను కోల్పోయి పట్టణంలో ప్రధాన వీధులలో నగ్నంగా తిరుగుతూ బాటసారులపై రాళ్లు విసురుతు అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తూ దూషిస్తున్నారు. దీంతో చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు మహిళలు వృద్ధులు మంది బాటసారులు చాలా ఇబ్బంది గురవుతున్నారు .అతను ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు ఏ గ్రామమో తెలియదు మానసికంగా స్పృహను కోల్పోయి బట్టలు లేకుండా నగ్నంగా తిరుగుతూ ఎటు వెళ్లాలో తెలియక ఎక్కడ తిండి దొరుకుతుందో తెలియక తన గతాన్ని మరిచిపోయి మానసికంగాచాలా ఇబ్బంది పడుతున్నాడు. అంతేకాకుండా పట్టణం లోని అన్ని వీధుల్లో రోజు నగ్నంగా తిరగడం వలన ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు అంతేకాకుండా ఏ క్షణం ఏం జరుగుతుందో అతని యొక్క మానసిక పరిస్థితి ఏ విధంగా ఉందంటే రోడ్డుపై వెళ్లే వారి రాళ్లురవ్వడం చేతిలో ఏది ఉంటే దాని సహాయంతో దాడి చేయడం మహిళల చేతుల్లో ఏ వస్తువు ఉన్న లాక్కొని వెళ్లడం షాప్ లలోకి వెళ్లి తినుబండారాలు గుంజుకొని వెళ్లడం లాంటి పనులను చేస్తున్నాడు అయితే ఈ మానసిక రోగి వలన హుస్నాబాద్ పట్టణం భయం గుప్పెట్లో ఉంది మహిళలు పిల్లలు అయితే ఆ వ్యక్తిని చూసి కొంతమంది పిల్లలు భయాందోళనలో ఆస్పత్రిలో చేరుతున్నారు .ఇప్పటికైనా అధికారులు పోలీసు అధికారులు మున్సిపల్ అధికారులు స్పందించి అతని వివరాలు సేకరించి మానసిక ఆసుపత్రికి తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మోడల్ పాలిటెక్నిక్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాంటిస్సోరి విద్యార్థులు

### విద్యార్థులను ఘనంగా సంబంధించిన మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ మన్నన్...



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 20 : హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో 2027 సంవత్సరానికి గాను పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసేటువంటి విద్యార్థులకు అవగాహన కోసం మోడల్ టెస్టును నిర్వహించారు. 350 పైగా విద్యార్థులు ఈ టెస్ట్ లో పాల్గొనగా మాంటిస్సోరి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రథమ బహుమతి జి.శ్రీ రామన్ సాధించాడు. దీనితోపాటుగా ఎన్. నక్షత్ర అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## తహశీల్దార్ పీ. దశరథ్‌కు మున్సిపల్ కమిషనర్ పూర్తి అదనపు బాధ్యతలు



ఝరాసంగం జనవరి20 (వాయిస్ టుడే ) : జహీరాబాద్ మండల తహశీల్దార్ పీ. దశరథ్?కు జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ పదవికి సంబంధించిన పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను జిల్లా కలెక్టర్ అధికారికంగా అప్పగించారు. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. మున్సిపల్ కమిషనర్ కే. సత్య ప్రణవ్ ఈ నెల 19వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో, ఆ సమయంలో కమిషనర్?గా వ్యవహరించే బాధ్యతలను తహశీల్దార్ పీ. దశరథ్ నిర్వహించనున్నారు. తాజాగా గ్రూప్--1 నుంచి ఎంపికై కమిషనర్?గా బాధ్యతలు చేపట్టిన సత్య ప్రణవ్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభ సమయంలోనే విధుల్లోకి రావడంతో, ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయి అనుభవం లేకపోవడంతో గత కొన్ని వారాలుగా తహశీల్దార్ పీ. దశరథ్ కలెక్టర్ సూచనల మేరకు ఎన్నికలకు సంబంధించిన విధులను పర్యవేక్షిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు పూర్తి స్థాయి అదనపు కమిషనర్ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ బీసీ జేఏసీ తాలూకా కమిటీ తరఫున తహశీల్దార్ పీ. దశరథ్?కు శుభాకాంక్షలు తెలియజేశారు. కమిటీ అధ్యక్షుడు కొండాపురం నరసింహులు, బీసీ జేఏసీ చైర్మన్ పెద్ద గొల్ల నారాయణ, ఉపాధ్యక్షులు విశ్వనాథ్ యాదవ్, మొహమ్మద్ ఇమ్రాన్, వడ్డె శేఖర్, శంకర్ సాగర్, మాదినం శివప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు.

## పాడైపోయిన బోర్లకు కొత్త మోటర్లు ప్రజలకు ఊరట



ఝరాసంగం జనవరి 20 (వాయిస్ టుడే) ఝరాసంగం మండల కేంద్రంలోని బొప్పన్?పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభివృద్ధి కార్యకలాపాలకు శుభారంభం చేశారు. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా గ్రామంలో ప్రాథమిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గ్రామంలోని పాడైపోయిన బోర్?మోటర్లను పూర్తిగా మార్చి కొత్త మోటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, వీధి లైట్ల మరమ్మత్తులు నిర్వహించి గ్రామస్తులకు సౌకర్యాలు కల్పించారు. ఈ చర్యలతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉండి సమస్యలు వినిపించే సర్పంచ్, వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధానంతో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొల్ల రామయ్య, మాజీ డీసీసీ సభ్యుడు సంజీవయ్య, మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ షకీల్, పార్టీ అధ్యక్షుడు గొల్ల బాలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. నవీన్, వార్డ్ సభ్యుడు ముస్తాపురం ప్రవీణ్, గ్రామస్తులు విట్టాల్రెడ్డి, షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : యార్లగడ్డ వెంకట్రావ్



కృష్ణా జిల్లా-గన్నవరం: వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం ను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా అధికారికంగా నిర్వహిస్తుందని గన్నవరం ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు వెల్లడించారు. విజయవాడ రూరల్ ప్రసాదంపాడు శ్రీ వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో, అలాగే గన్నవరం వాసవి నగర్?లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి విశ్వరూప (ఆత్మాహుతి) మహోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యార్లగడ్డ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, గన్నవరం నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన ప్రార్థించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాస్త్రోక్తంగా కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి అయిన వాసవీ మాత నిర్యాణం చెందిన పవిత్ర దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగగా నిర్వహిస్తుందని తెలిపారు. ఇది ఆర్యవైశ్య సామాజిక వర్గానికి ప్రభుత్వం ఇచ్చే గొప్ప గౌరవమని ఆయన పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసం అమ్మవారు చూపిన మార్గం సమాజానికి ఆదర్శనీయమని అన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై, గన్నవరం నియోజకవర్గ ప్రజలపై నిరంతరం ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు, సేవా సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును ఘనంగా సత్కరించారు. గన్నవరం ఏయంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల తహశీల్దార్ కె. శివయ్య, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, గన్నవరం ఉప సర్పంచ్ పాలడుగు నాని , గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, టీడీపీ నాయకులు బొప్పన హరికృష్ణ, గుజ్జర్లపూడి బాబురావు, సర్నాల బాలాజీ, కోనేరు పెద్దబాబు, బండి వెంకట్రావు (నాని), నబిగాని కొండయ్య, అద్దేపల్లి సాంబశివరావు, కొల్లా ఆనంద్, ముక్కపాటి చైతన్య, కానూరు యుగంధర్, అడుసుమిల్లి నవీన్, కోనేరు వెంకట నారాయణ, దాసరి శ్వేత, లావణ్య, నూతి సుభాషిణి, తుపాకుల శివలీల, మేకల స్వాతి, కొంగన రవి ,పడమట రంగారావు, నిమ్మకూరి మధు, ఆళ్ల దమయంతి, దేవినేని సోలోచన రాణి, మోర్ల నాగబాబు, మేడేపల్లి సురేష్ మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ ఆధ్వర్యంలో అక్షరభ్యాసం

మాడ్గులపల్లి జనవరి 20 (వాయిస్ టుడే): దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మండలంలోని కోయిలపాడు అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ ,సర్పంచ్ పందిరి మారయ్య మాట్లాడుతూ ఉచిత స్కూలు ప్రాముఖ్యత గురించి తెలియజేశారు అదేవిధంగా గర్భిణీలు బాలింతలు పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వణాకర్ ,స్కూల్ ప్రధానో పాధ్యాయులు శేఖర్ రెడ్డి సూపర్వైజర్ జే.నాగమణి , అంగన్వాడి టీచర్ పార్వతి,ఆయా జ్యోతి తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుంది: యార్లగడ్డ



కృష్ణా జిల్లా-గన్నవరం: అనారోగ్య కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు లబ్ధిదారులకు సుమారు రూ.7 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఎల్ఓసీ పత్రాలను గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధవరం గ్రామానికి చెందిన వల్లె రామారావు వైద్య చికిత్స నిమిత్తం రూ.3,04,687, అలాగే వీరపనేని గూడెం గ్రామానికి చెందిన పఠాన్ రిహాన్ ఖాన్ కు రూ.4,00,807 చొప్పున ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ఆపద సమయంలో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తూ, అవసరమైన వైద్య చికిత్సకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు.



## సాయి మెరిట్ హై స్కూల్‌ను సందర్శించిన బ్రిటిష్ ప్రతినిధి బృందం

ముదిగొండ మండలం జనవరి 20 వాయిస్ టుడే : బ్రిటిష్ స్పాన్సర్ల ప్రతినిధి బృందం మంగళవారం సాయి మెరిట్ హై స్కూల్?ను సందర్శించి, తమ సహకారంతో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించింది. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ, భాషా నైపుణ్యాలు మరియు పాఠశాల విద్యా ప్రమాణాలతో వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కందుల శంకరయ్య మరియు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాఠశాల విద్యా విధానం, సదుపాయాలు మరియు స్పాన్సర్ పొందుతున్న పిల్లల ప్రగతిని వివరించారు. పాఠశాల యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని అభినందించిన ప్రతినిధులు, భవిష్యత్తులో మరింత మంది పేద విద్యార్థులకు విద్య సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల యాజమాన్యం బ్రిటిష్ ప్రతినిధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకర్, కోశాధికారిగా కడుకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా యాచమనేని కిరణ్ బాబు, సింగని శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శిగా తిరుమల శంకర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎద్దండి ముత్యం రాజు రెడ్డి కార్యవర్గ సభ్యులుగా గంగాధరి సురేష్, కళ్యెం శ్రీనివాస్, ఎద్దండి జితేందర్ రెడ్డి, తీగుళ్ళ గోపాల్ రెడ్డి, కనికరపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, పర్యవేక్షకులుగా గుర్రాల వేణు, పటేల్ నరేందర్, నాగమల్ల శ్రీకర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగ కాలమాలిని ఆవిష్కరించిన జిల్లా జడ్జి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 20: దివ్యాంగ ఉద్యోగ సంఘం 2026 కాలమానిని జిల్లా జడ్జి పి వసంత్ పాటిల్ మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఏదో లోపం ఉన్నప్పటికీ వారు ఎంతో జ్ఞానము, తెలివి, మానసిక, దృఢత్వము కలిగి సమాజంలో ఉన్నత స్థితిలోకి వెళ్తూ అందరితో సమానంగా వారు జీవితాన్ని ముందుకు నడిపిస్తు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపినారు. వైకల్యాన్ని లెక్క చేయకుండా కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, దివ్యాంగ ఉద్యోగ సంఘం అధ్యక్షులు మాలోతు జగ్గుదాస్, గౌరవ అధ్యక్షులు రాము, మహిళా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రమ్మ, రంజాన్ మియా, నరసింహ, రవికుమార్, బాలకృష్ణ, మేడి. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**కళ్లున్న కబోదిలు బి ఆర్ యస్, బీజేపీ నాయకులు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్,జనవరి20(వాయిస్ టుడే): కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. రేకుర్తి 20 వ డివిజన్ లో 10 లక్షలతో యుజిడి పైపు లైన్ మరియు రోడ్డు ఫార్మేషన్ పనులు ప్రారంభించారు. శాషామహల 37 డివిజన్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా బిఆరచవతీతీచస్,బీజేపీ నాయకులకు కనిపిస్తలేదని కళ్ళున్న కబోదిల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్, లయక్ ఖాద్రి,అబ్దుల్ రహమాన్,నిహాల్ అహ్మద్ అస్తపురం రమేష్,అస్తపురం తిరుమల,వెన్నం రజితా రెడ్డి,పర్వతం మల్లేశం,జక్కుల మల్లేశం,గంగిపెల్లి సంపత్,ఆవూరి లత,కనక లక్ష్మి పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల భూమి పూజ

**కరీంనగర్ అభివృద్ధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

కరీంనగర్, జనవరి20(వాయిస్ టుడే):నగరంలోని 51 వ డివిజన్లో 15 లక్షల రూపాయల సాధారణ నిధులతో రామాలయం నుండి వావిలాలపల్లి చౌరస్తా వెళ్ళు రోడ్డు నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు.రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు డివిజన్ మాజీ కార్పొరేటర్ మేచినేని అశోక్ రావుతో పాటు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు.అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో సీఎం అస్యూరెన్స్ నిధులతో కరీంనగర్ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని,వారు ప్రత్యేకంగా కరీంనగర్ కు ఇచ్చిన స్మార్ట్ సిటీ ద్వారా మరింతగా అభివృద్ధి చేశామని, అప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండేళ్లుగా ఒక్క పైసా కూడా కరీంనగర్ నగరానికి తీసుకు రాలేదని విమర్శించారు.మా ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన సీఎం అస్యూరెన్స్ నిధులతో అభివృద్ధి చేయాల్సిందిగా సూచించారు. గతంలో ఈ రోడ్డును కొంతమంది అడ్డుకున్నారని తద్వారా రోడ్డు నిర్మాణం జరగలేదన్నారు.కానీ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ ను కలిసి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించుకొని ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రానున్నదని,ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గత పదేళ్ల కాలంలో బిఆరచవతీతీచస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో కూడా అభివృద్ధి చేసేది బిఆరచవతీతీచస్ పార్టీ ప్రభుత్వమేనన్నారు. రాబోవు నగరపాలక సంస్థ ఎన్నికల్లో బిఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ మాజి కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు, మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు,మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్,డివిజన్ నాయకులు మల్లారెడ్డి, శేఖర్, చందు,బండారు ఆంజనేయులు, మధుకర్ పటేల్, దేవేందర్, ఆనందరావు,అంజన్ రావు,పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,మిడిదొడ్డి నవీన్, కిరణ్, పవన్,ములుకుంట్ల రాజు,బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.



## గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్,జనవరి 20(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 2026 క్యాలెండర్ ను కరీంనగర్ జిల్లా డిఐఈఓ గంగాధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లింగంపల్లి దేవేందర్,రాష్ట్ర కార్యదర్శి ఎల్ సంపత్ కుమార్,జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సాగర్, ప్రధాన కార్యదర్శి ఎచ్.శ్రీనివాస్,కోశాధికారి కొండయ్య,చంద్రశేఖర్,ఐలయ్య, మహిళా కార్యదర్శిలు ఉమాదేవి, భరణి,ఉమారాణి,మంజుల,జలజ, ఎన్జీవోస్ జిల్లా సభ్యులు బల్బీర్ సింగ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి అనేది మాటల్లో కాదు ఆచరణలో చూపించే ప్రభుత్వం

**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..**
**లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.. పలు అభివృద్ధి పనులు ప్రారంభం**





బోయినపల్లి జనవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి) : మండల కేంద్రంలోని రైతు వేదికలో చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బోయిన్పల్లి మండలంలోని 23 గ్రామాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు మరియు 22 మందికి సీఎంఆర్ చెక్కులు 5 లక్షల 68.500 విలువగల 5.68.500 రూపాయలచెక్కులను మరియు ఐదుగురు రైతులు ఇటీవల మరణించడంతో వారికి రైతు బీమా ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల విలువైన ప్రొసీడింగును ఇవ్వడం జరిగింది. అనంతరం జగ్గారావు పల్లి నుండి రామన్న పేట రాజన్న పేట మీదుగా దుబ్బపల్లి వరకు 3 కోట్ల రూపాయలతో నిర్మించబోయే బీటీ రోడ్డుకు శంకుస్థాపన, గంజి వాగు వద్ద నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ మాజీ ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ముధుగంటి సురేందర్ రెడ్డి,సర్పంచ్ నల్ల మోహన్ ,బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ ఫోరం అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,ఏ ఏం సి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,తాసిల్దార్ నారాయణరెడ్డి, ఏ ఓ ప్రణీత, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్,ఉప సర్పంచ్ మెరుపుల చందన,సర్పంచులు ఏనుగుల కనకయ్య, చల్ల శ్రీనివాస్ రెడ్డి, సుద్దాల మధు, జంగం అంజయ్య, ఆకుల వనజ, బొంగాని అశోక్, కౌడగాని వెంకటేష్, ఇల్లందుల రాజేశం,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎక్స్రే మిషన్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి మండలం; జనవరి 20 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ఆధ్వర్యం లో టీబీ నివారణ లో భాగం గా చందుర్తి మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మొబైల్ ఎక్స్రే(ఇ-ఖుఎ) మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రభుత్వ విప్, శాసన సభ్యులు వేములవాడ ఆది శ్రీనివాస్ మొబైల్ ఎక్స్రే మిషను ప్రారంభించి 60 సంవత్స రాల పైబడిన వారు, దీర్ఘకాల వ్యాధుల తో( బిపి షుగర్ ) టిబి మందులు వాడిన వారు, బరువు తక్కువగా ఉన్నవారు( రక్తహీనత), టిబి వ్యాధిగ్రస్తుల ఇండ్లలో నివాసం ఉన్న వారు ఈ ఎక్స్రే మిషన్ ద్వారా టిబి వ్యాధి నిర్ధారణ చేయడం తో పాటు టీబీ వ్యాధి వ్యాపించ కుండా ఈ మొబైల్ ఎక్స్రే మిషన్ ద్వారా పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందని, ఈ మొబైల్ ఎక్స్రే మిషన్ ద్వారా టెస్టు చందుర్తి మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో మండల రెవెన్యూ అధికారి, మండల డెవలప్మెంట్ ఆఫీసర్, మండల సంబంధించిన సర్పంచులు పాలకవర్గం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ అనిత, డాక్టర్ వేణుగోపాల రెడ్డి, డాక్టర్ నహిమా, టిబి యూనిట్ సంబంధించిన అధికారులు బిగిందర్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధే బిఆర్యస్ నినాదం

**నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్**

**కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థుల కరువు కండువాలు పట్టుకుని తిరుగుతున్న నేతలు.**




కరీంనగర్, జనవరి 20(వాయిస్ టుడే): నగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా బిఆర్యస్ పార్టీ పని చేస్తోందని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధే నినాదంగా తాము ప్రజల్లోకి వెళు_న్నామని బిఆర్యస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ స్పష్టం చేశారు.కరీంనగర్?లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మరియు బీజేపీల వైఫల్యాలను ఎండగట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరక్క కాంగ్రెస్,బీజేపీ నేతలు అయోమయంలో ఉన్నారని హరిశంకర్ ఎద్దేవా చేశారు.గెలిచే సత్తా ఉన్న నేతలు లేకపోవడంతో, బిఆర్యస్ కార్యకర్తలకు కండువాలు కప్పి తమ పార్టీలో చేర్చుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కండువాలు పట్టుకుని డివిజన్ల వెంట తిరుగుతున్నా వారికి ఆదరణ లభించడం లేదని పేర్కొన్నారు.మాజీ మేయర్ సునీల్ రావుపై విమర్శలు గుప్పిస్తూ "బీఆరచవతీతీచస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇప్పుడు బీజేపీ చేసిందని సునీల్ రావు మాట మార్చడం హాస్యాస్పదం.కండువా మార్చగానే గతం మర్చిపోయారా?" అని ప్రశ్నించారు.అలాగే రెండేళ్లుగా నిధులు తీసుకురాని కాంగ్రెస్ నేతలు ఎన్నికల వేళ కొబ్బరికాయలు కొడుతూ ప్రజలను మభ్య పెడుతున్నారని మండిపడ్డారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ నగరానికి చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎంపీ వినోద్ కుమార్ కృషితోనే నగరం సుందరంగా మారిందని,డంప్ యార్డ్ తరలింపు వంటి ప్రధాన సమస్యలపై ప్రతిపక్షాలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్ల ప్రక్రియలో జరిగిన అవకతవకలను కూడా ఆయన ఎత్తి చూపారు. కరీంనగర్ ప్రజలు విజ్ఞులని, అభివృద్ధికి పట్టం కడుతూ బిఆర్యస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్,కచ్చు రవి,నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు షౌకత్,యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బొంకూరి మోహన్,ఆరె రవి గౌడ్,తొంటి రాజేందర్,ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, జల్లోజి శ్రీనివాస్,సతినేని శ్రీనివాస్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్,పూరెల్ల సరోజ,ఒడ్నాల రాజు,సుంకిశాల సంపత్ రావు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ఒగ్గుడోలు-నపీర నాదం

**రిపబ్లిక్ డే పరేడ్-2026కు ఎంపికైన సంబ నర్సయ్య**

**శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ఏనుగుల కనుకయ్య**



సర్పంచ్
ఏనుగుల కనుకయ్య

బోయినపల్లి జనవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రానికి మరోసారి జాతీయ స్థాయిలో గర్వకారణంగా నిలిచే ఘట్టం ఇది. భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ కర్తవ్యపథ్ వేదికగా నిర్వహించే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు-2026లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఒగ్గుడోలువిన్యాసం-నపీర నాదం కళా ప్రదర్శనకు అధికారికంగా ఎంపిక లభించింది.

ఈ సందర్భంగా South Central Zone Cultural Centre (SCZCC) ఆధ్వర్యంలో తెలంగాణ ఒగ్గుడోలు కళను జాతీయ వేదికపై ప్రతిష్టాత్మకంగా ప్రదర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జనగామ జిల్లా లింగాల గణపురం మండలం మాణిక్యపురం గ్రామానికి చెందిన ప్రఖ్యాత ఒగ్గు కళాకారుడు, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ పురస్కార గ్రహీత ణతీ. ఒగ్గు రవి గారికి ాజ్జజజ ప్రత్యేక ఆహ్వానం పంపింది.

డా. ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 30 మంది కోడె ఒగ్గు కళాకారులతో కూడిన బృందం జనవరి 8వ తేదీన ఢిల్లీ చేరుకుంది. ఈ బృందంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లిమండలం విలాసాగర్ గ్రామానికి చెందిన ఒగ్గుడోలు విన్యాసం-నపీర నాదం కళాకారుడు సంబ నర్సయ్య కు అవకాశం దక్కడం తెలంగాణ కళాజాతికి, ముఖ్యంగా జిల్లా ఒగ్గు కళాకారుల సమాజానికి అపూర్వ గౌరవంగా నిలిచింది.

ఈ నెల జనవరి 8వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఢిల్లీ కర్తవ్యపథ్లో కఠినమైన రిహార్సల్స్ నిర్వహించనున్నారు. అనంతరం జనవరి 26న, గౌరవ భారత రాష్ట్రపతి, భారత ప్రధాని సహా దేశ విదేశాల ప్రముఖుల సమక్షంలో, కోట్లాది మంది వీక్షించే గణతంత్ర దినోత్సవ పరేడ్?లో నపీర నాదం ప్రదర్శన ఇవ్వనున్నారు.

ఎంపికపై జిల్లా ఒగ్గుబీర్ల కళాకారుల సంఘం సభ్యులు, సీనియర్ కళాకారులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగుల కనుకయ్య మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ సంస్కృతికి ఇది చారిత్రక ఘట్టమని కొనియాడారు. తరతరాలుగా వస్తున్న ఒగ్గుడోలు-నపీర నాదం కళను జాతీయ వేదికపై నిలిపిన ఈ అవకాశం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని, గ్రామీణ జానపద కళల ప్రాభవాన్ని దేశమంతటికి చాటి చెప్పే ఈ ఒగ్గుడోలు విన్యాసం ప్రదర్శన, రాష్ట్రానికి మరోసారి జాతీయ గౌరవాన్ని తీసుకురానుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

